1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 22 అక్టోబర్ 2023 www.navatelangana.com

ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

అడిషనల్ డీఆర్‌డీఓ రవీందర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ అక్కన్నపేట మండలాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలని అడిషనల్ డీఆర్‌డీఓ రవీందర్ సూచించారు. శనివారం హుస్నాబాద్‌లోని ఐకేపీ కార్యాలయంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల వరి ధాన్యము మార్కెటింగ్ సెంటర్ల కొనుగోలు కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ డీఆర్‌డీఓ రవీందర్ మాట్లాడుతూ వరి ధాన్యం ఏ గ్రేడు మద్దతు ధర రూ.2203, బీ గ్రేడ్ రూ.2183 ఉందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిపిఎం కర్ణాకర్, డీపీఎం విద్యాసాగర్, ఏపీఎం జి శ్రీనివాస్, సీబీఓ ఆడిటర్ ప్రసాద్, సీసీలు శివ చరణ్ సింగ్, తిరుపతి, రాజు, రవీందర్, అశోక్, సీఓలు జితేందర్, వినీత్ పాల్గొన్నారు.

రిజర్వేషన్‌తో ప్రయాణికులకు ఇక్కట్లు

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హైదరాబాదు జేబీఎస్ నుంచి హుస్నాబాద్‌కు ఆర్టీసీ బస్సులో వచ్చే ప్రయాణికులకు రిజర్వేషన్‌తో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. హుస్నాబాద్‌కి వెళ్లే సూపర్ లగ్జరీ బస్ 5:15 కు బస్టాండ్‌కు రావడంతో హుస్నాబాద్ వెళ్లే ప్రయాణికులు ఎక్కరు. బస్సులో 6 సీట్లు తప్ప మిగతావన్నీ ఆన్లైన్ రిజర్వేషన్ చేశారనీ బస్సును పక్కన పెట్టారు. 6 గంటలకు జేబీఎస్ నుంచి బయలుదేరారు. బస్సు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికుల కోసం పక్కన పెట్టడంపై ప్రయాణికులు అసంతృప్తి చేశారు. దీంతో హుస్నాబాద్‌కి వెళ్లాల్సిన ప్రయాణికులు సిద్దిపేట, కరీంనగర్ బస్సులలో వెళ్లారు. పండగ పూట ప్రయాణికులు చాలా మంది బస్సుల కోసం వేచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాచాతి ప్రజల పోరాటానికి జేజేలు

వారి పోరాటం సమాజానికి స్ఫూర్తి
కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



వాచాతి ప్రజల పోరాటానికి జేజేలు.. వారి పోరాటం సమాజానికి స్ఫూర్తి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్ వద్ద శనివారం వాచాతి వీర మహిళల విరోచిత పోరాటానికి అభినందనలు తెలియజేస్తూ ప్లకార్డ్స్ పట్టుకుని కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు ఎం శివకుమార్, బి. ప్రవీణ్ కుమార్, బి.దత్తు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌కు సెంట్రల్ రిజర్వుడ్ ఫోర్స్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ కు శాసన సభ ఎన్నికల భద్రత కోసం శనివారం సెంట్రల్ రిజర్వుడ్ ఫోర్స్ హుస్నాబాద్‌కు వచ్చింది. హుస్నాబాద్ లో పోలింగ్ ముగిసే వరకు 120 మందితో కూడిన సెంట్రల్ రిజర్వుడు ఫోర్స్ హుస్నాబాద్ లో ఉంటుందనీ ఏసిపి సతీష్ తెలిపారు.

రూ.1.18 కోట్లు పట్టివేత

నవతెలంగాణ - మెదక్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు కొనసాగుతున్నాయని, కోడ్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 31 కేసుల్లో రూ. 1,18, 57,560 పట్టుబడ్డాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తెలియజేశారు. ఇందులో సరైన పత్రాలు సమర్పించిన 18 మందికి రూ. 20,50,680 నగదును వారికి తిరిగి అప్పగించబడినట్లు తెలిపారు. మరో రెండు కేసుల్లో రూ. 10 లక్షలకు పైబడి పట్టుబడినందున సదరు నగదు(86 లక్షలు)ను ఐటీ డిపార్టుమెంటుకు సిఫారసు చేయబడిందన్నారు. మిగతా 11 కేసులకు సంబంధించి ఐదుగురు సరైన ఆధార పత్రాలు సమర్పించలేకపో యారన్నారు. మరో ఆరు కేసులకు సంబంధించి నగదు విడుదల కోసం ఇంత వరకు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదన్నారు. నగదు విడుదల కోసం ఎవరైనా సరైన పత్రలు సమర్పించాలంటే జిల్లా గ్రీవెన్స్ కమిటీ మెదక్ సభ్యులు, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ 9281484100, జిల్లా ఆడిట్ అధికారి రాకేష్ 9948213828, జిల్లా ఖజానా అధికారి చిన్న సాయిలు 7799934150ను సంప్రదించాలని తెలియజేశారు.

నిజాంపేట చెక్ పోస్ట్‌లో నగదు పట్టివేత

నవతెలంగాణ - నిజాంపేట: ఎన్నికల కోడ్ రావడంతో నిజాంపేట మండలంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పోలీసులు శనివారం తనిఖీ చేస్తుండగా రూ.1,85,600 దొరికినట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్తే సరియైన ఆధారాలు చూపించాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుంటే డబ్బులు స్వాధీనం చేసుకుంటామన్నారు.

దుబ్బాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ -రాయపోల్

రాబోయే శాసనసభ ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, దానికోసం ప్రతి ఒక్క గులాబీ సైనికుడు కలిసికట్టుగా పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మున్న, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ ప్రభాకర్, ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ సర్కారే

నవతెలంగాణ దుబ్బాక రూరల్

వచ్చే ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ సర్కారేనని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని రాజక్క పేట ఎల్లాపూర్, బలవంతపూర్, పద్మశాలి గడ్డ, హసన్ మీరాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తొలిసారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కొత్త పుష్పలత, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల సర్పంచ్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం : మాజీ ఎంపీ

నవతెలంగాణ-కోహెడ

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనె నెరవేరుతుందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో మార్నింగ్‌వాక్‌లో ఆయన పాల్గోన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ కార్డులోని హామీలను తప్పక అమలు చేస్తామని, తమ హామీలను బీఆర్ఎస్ కాపీ కొడుతోందన్నారు. సిలిండ్‌పై ఇచ్చిన హామీతో బీఆర్ఎస్ సైతం 500లకే సిలిండర్ అని ప్రకటించిందన్నారు. కర్నాటకలో ప్రకటించిన హామీలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని స్వామి, ఉపాధ్యాక్షుడు పులి రాజు, పిల్లి నవీన్, సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ అబ్దుల్ రఫీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, ప్రధాన కార్యదర్శి యాటెల్లి రాజమౌళి పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



- కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని

నవతెలంగాణ - మెదక్

సమాజంలో ప్రజల రక్షణ, ధన, మాన ప్రాణాల గురించి అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం జిల్లా నూతన పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) జిల్లా ఎస్పి రోహిణి ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పి రోహిణి ప్రియదర్శిని, జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ మహేందర్, డిఎస్పిలు ఫణీంద్ర, యాదగిరి రెడ్డి, శ్రీనివాసరావు, సుభాష్ చంద్రబోస్‌లతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ భవానీ కుమార్ ఆధ్వర్యంలో స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ రాజర్షి షా మాట్లాడుతూ పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతిభద్రతలు చాలా ముఖ్యమని శాంతిభద్రతల విషయంలో 24 గంటలు విధులు నిర్వహిస్తూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని తెలిపారు. పోలీసు పాత్ర సమాజంలో చాలా కీలకమని, ప్రతి క్షణం ప్రజల అవసరాల గురించి నిరంతరం పనిచేస్తున్నారని, ప్రజలకు ప్రజల ధన మాన రక్షణ గురించి నిరంతరం పని చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, పోలీసుల క్రమశిక్షణ భారతదేశ రక్షణ ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరపున ఎప్పుడు అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల దినోత్సవం 21 అక్టోబర్ 1959 లో ఎస్ఐ కరీంసింగ్, 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినట్లు గుర్తు చేశారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుంద



న్నారు. ఈ పవిత్ర స్థలం నుండి ప్రారంభమై పోలీస్ ఫ్లాగ్ డే గా నిర్వహించడం జరుగుతుందని, పోలీసు అమరవీరుల ఫ్లాగ్ డే దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజాసేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడమని తెలియజేశారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు గోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తి మీద సాములాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించిందన్నారు. ఈ దశలో త్యాగాలకు భయపడకుండా వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని సాధించాలన్నారు. పోలీసులు త్యాగం చేయని రోజు అంటూ ఉండదని, సెలవులు, పండుగ దినాలు, అధిక గంటలు పని చేయవలసి రావడం, అవిశ్రాంతంగా పని చేయడం వంటివి త్యాగలే అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరంలో దేశంలో విధినిర్వహణలో 189 మంది వీరమరణం పొందినారని, వీరమరణం పొందిన వారందరికీ మనమందరం శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు.

మెదక్ జిల్లాలో 14 మంది వీరమరణం

మెదక్ జిల్లాలో గతంలో 14 మంది వీరమరణం పొందారని తెలిపారు. అందులో ఏ.బాలసుబ్రమణ్యం డిఎస్పి తూప్రాన్ డివిజన్, వై వెంకట్ స్వామి సిఐ తూప్రాన్, బి.దామోదర్ రెడ్డి ఎస్సై కౌడిపల్లి, ఎం రాములు ఏఆర్ హెచ్ సి 188 డి ఏఆర్, ఆబిద్ హుస్సేన్ పీసీ 330 పాపన్నపేట్ పిఎస్, డి రామ్ చందర్ పిసి 1185 పాపన్నపేట్ పిఎస్, రఘునందన్ హెచ్ సి 446 పాపన్నపేట్ పిఎస్, మల్లేశం పిసి 43 కౌడిపల్లి పిఎస్, ఎన్ లక్ష్మణ్ నాయక్ పిసి 807 శివంపేట పిఎస్, ఈ శ్రీనివాసరావు పిసి 1374 శివంపేట పిఎస్, ఎండి సుజాయత్ అలీ పిసి 1261 శివంపేట పిఎస్, పెంటయ్య హెచ్ సి 943 తూప్రాన్, టి.నరసింహులు పిసి 1193 పాపన్నపేట్ పిఎస్, నీరుడి ప్రసాద్





పిసి 117 పాపన్నపేట పిఎస్వీ రమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు. పోలీసులు చేస్తున్న త్యాగాలను సమాజం గుర్తుంచుకొనే విధంగా ప్రముఖ దిన పత్రికలలో ప్రకటనలు బ్యానర్లు, కమిషనరేట్‌లో, పోలీసు స్టేషన్‌లలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం, వ్యాసరచన పోటీలు, రక్త దాన శిబిరాలు, కొవ్వొత్తి ర్యాలీలు తదితర కార్యక్రమాలు ఈ నెల 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పి, కలెక్టర్ కలసి అమరుల కుటుంబ సభ్యులను పేరు పేరునా పరామర్శించచి చిరు కానుకలు అందజేసి ప్రభుత్వం తరఫున వస్తున్న సంక్షేమాల గురించి అడిగి తెలుసుకొని, కలసి అల్పాహారం చేయడం జరిగింది. అమర పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో విధినిర్వహణలో మరణించి అమరులైన 189 మంది అధికారులు, సిబ్బంది పేర్లను జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీ.మహేందర్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఐలు నాగేశ్వర్ రావ్, అచ్యుత రావ్, జిల్లా సిఐలు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ తూప్రాన్ రూరల్, మనోహరాబాద్

ప్రజా రకణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలను రక్షించడంలో అమరులైన పోలీసుల త్యాగాలను మరువలేనివని తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి పేర్కొన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ పట్టణంలో డీఎస్పీ యాదగిరి రెడ్డి, సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ నుండి నర్సాపూర్ చౌరస్తాలో గల స్వర్గీయ డీఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ సంఘవిద్రోహశక్తుల నుండి ప్రజలను రక్షించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ శివానందం తో పాటు పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హకింపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సందర్శించిన ఎన్‌సీసీ కాడెట్లు







నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో గత పది రోజులుగా జరుగుతున్న ఎన్‌సీసీ క్యాండేట్స్ హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సందర్శించారు శనివారం ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కేడట్ లకు శిక్షణ లో చివరి పర్యటనగా హకీమ్ పేట ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లోని పలు ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్యాంపు పర్యటన అధికారి లెఫ్టినెంట్ కల్నల్ పినాకీ మాట్లాడుతూ హకీంపేట్ ఎయిర్ స్టేషన్ లో ఫైటర్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్, హెచ్‌ఏఐ కిరణ్ మాక్ వన్, మాక్ టు ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా చేతక్ హెలికాప్టర్ పనితీరును ప్రత్యక్షంగా చూడడంతో పాటు మ్యూజియం సందర్శించారు. ఏటీసీ సెంటర్ లో సిగ్నలింగ్ పనితీరును వైమానిక దళ క్యాడెట్లు వివరించారని క్యాంపు పర్యటన అధికారి లెఫ్టినెంట్ కల్నల్ పినాకీ తెలిపారు. స్పెషల్ నేషనల్ క్యాంప్ లో దాదాపు పది రోజులుగా దేశంలో గల మొత్తం పదిహేడు డైరెక్టరేట్ల మధ్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో వాలీ బాల్, గ్రూప్ సాంగ్,గ్రూప్ డాన్స్ లలో గెలుపొందిన కాడెట్ లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి పథకాలను క్యాంప్ కమ్మండంట్ కల్నల్ సునీల్ అబ్రహం అందజేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన నేషనల్ క్యాంప్ కాడెట్లతో పాటు తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన కాడెట్లతో పాటు గజ్వేల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మన రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల కేడెట్ లు పూలతో పూజించే మన ఆచారాన్ని, వాటి ప్రాదాన్యతని తెలుసుకొని రాష్ట్ర సంప్రదాయాన్ని ప్రశంసించారు.

పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సాధారణ ఎన్నికల నేపధ్యంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతీఒక్కరు తమ ఏరియాలో ఎన్ని పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయి, ఎన్ని రూట్స్ ఉన్నాయనే సమాచారం తెలిసి ఉండాలన్నారు. ఎస్‌హెచ్‌ఓలు తమ ఏరియాపై పూర్తి అవగాహన కలిగి ఉండి.. అల్లర్లు సష్టించేవారిని, పాత నేరస్తులను ముందుగా గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. ఎస్‌హెచ్‌ఓలు ప్రతి పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి పోలింగ్ రోజు సిబ్బందికి, ఓటర్లకు ఉండాల్సిన కనీస అవసరాలు ఉండేలా చూడాలన్నారు. ఎలెక్షన్ డ్యూటికి వచ్చిన సిబ్బందికి ఎలాంటి అసౌకార్యం కలగకుండా చూడాల్సిన భాద్యత ఎస్‌హెచ్‌ఓలదే అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన భాద్యత అందరిపై వుందన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలుంటాయన్నారు. చెక్ పోస్ట్‌లలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. రాత్రి సమయాల్లో తనిఖీ నిర్వహించేటప్పుడు రేడియం జాకెట్స్ ధరించాలన్నారు. వాహన తనిఖీ నిర్వ హించే సమయంలో ఇతరులతో మర్యాదపూర్వకంగా మాట్లాడా లని సూచించారు. సమస్యను తగ్గించాలే కానీ మనమే సమస్యగా కాకూడదన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు డా.అశోక్, రాములు నాయక్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, జహీరాబాద్ డీఎస్పీ రఘు, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం, డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, జిల్లా సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిపై రాహుల్ గురి

- 26న సంగారెడ్డికి రాహుల్‌గాంధీ రాక
- 50 వేల మందితో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీటీసీ
- జోడోయాత్ర జోష్‌తో ఎన్నికల్లో పనిచేసేందుకు కసరత్తు
- కాంగ్రెస్ వైపు బీఆర్ఎస్, బీజేపీ ఆశావాహులు
- కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి నుంచి వలసలు
- ముదిరాజుల్ని ఆకర్షించేందుకు నీలం మధుకు టికెట్?

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి(జగ్గారెడ్డి) పట్టిబిగిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తొలి జాబితాలో పేరున్నప్పటికీ ఢిల్లీ, గాంధీ భవన్ రాజకీయాల్లో నిమగ్నమైన జగ్గారెడ్డి నియోజకవర్గంపై కేంద్రీకరించారు. తాజాగా నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే జగ్గారెడ్డి అనికొని పనిచేయాలని పిలుపు నిచ్చి పార్టీ శ్రేణుల్ని ఉత్సాహపరిచే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దసరా తర్వాత ఏఐసీసీ నేత రాహుల్ గాంధీని తీసుకొచ్చి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాలని చూస్తున్నారు. రాహుల్ పర్యటనను జయప్రదం చేసేందుకు భారీ జనసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీలోని అసమ్మతీయుల్ని కాంగ్రెస్ వైపు తిప్పుకునేందుకు జగ్గారెడ్డి తెగ ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఆ రెండు పార్టీల నుంచి వలసలు షురూ అయ్యాయి. సంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న తూర్పు జయప్రకాశ్‌రెడ్డి కంటే రాజకీయంగా జగ్గారెడ్డిగా పేరుగాంచారు. సంగారెడ్డిలో 1986లో కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన జగ్గారెడ్డి 1995లో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరిన ఆయన 2004లో ఎమ్మెల్యేగా పోటీ చేసి బీజేపీ అభ్యర్థిపై గెలుపొందారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన ఆయన తిరిగి 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలిచారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మె ల్యేగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న ఆయన ఐదో సారి అసెంబ్లీ బరిలో దిగతున్నారు. బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఏదైనా సంగారెడ్డి రాజకీయాల్లో జగ్గారెడ్డినే చక్రం తిప్పుతూ వస్తు న్నారు. ఐదో సారి అసెంబ్లీలో అడుగుపెట్టాలనే లక్ష్యంతో ఆయన పావులు కదు పుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నందున గడిచిన ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నా ఏనాడూ ప్రోటో కాల్ కార్యక్రమా ల్లో పాల్గొనలేదు. పార్టీ పరమైన కార్యక్రమాలు, ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై స్పందించడం తప్ప ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు దూరంగా ఉన్నారు.



రాహుల్ చేత ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

జోడో యాత్ర చేసిన రాహుల్‌గాంధీ సంగారెడ్డి నియోజక వర్గంలో పర్యటించారు. అప్పుడు తెల్లవారు జామున 5 గంటలకే రాహులు రోడ్డెక్కి యాత్రను ప్రారంభించారు. అంత తెల్లవారు జామున జరిగిన పాదయాత్రకు కూడా జగ్గారెడ్డి వేలాది మంది కార్యకర్తల్ని సమీకరించి రాహుల్ చేత షబాష్ అనిపించుకున్నారు. రాహుల్ సైతం సంగారెడ్డిలో గిరిజనులతో కలిసి నృత్యం చేయడం, వివిధ వృత్తిధారుల్ని కలిసి మాట్లాడడంతో జోడో యాత్ర జోష్‌గా సాగింది. అదే జోష్‌తో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి రాహుల్‌ను సంగారెడ్డికి రావాలని ఆహ్వానించారు. జగ్గారెడ్డి ఆహ్వానం మేరకు దసరా తర్వాత 26న రాహుల్ గాంధీ సంగారెడ్డికి రానున్నారు. ఆయన పర్యటనను జయప్రదం చేసేందుకు భారీ జన సమీకరణకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. 50 వేల మంది కార్యకర్తలు, అభిమానులతో ఘన స్వాగతం పలికి ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాలని బావిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటన రోజున బీఆర్ఎస్, బీజేపీలోని అసమ్మతి నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ పర్యటించడం ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లాలోని 11 నియోజకవర్గాల్లోనూ తీవ్రమైన ప్రభావం పడనుందని కాంగ్రెస్ నేతలు బావిస్తున్నారు. రాహుల్ జోడో యాత్ర పటాన్‌చెరు, సంగారెడ్డి, అందోల్ నియోజకవర్గాల్లో సాగింది. అప్పట్లో ఆ నియోజకవర్గాల్లో భారీ స్పందన లభించింది. అదే తరహాలో ఎన్నికల ప్రచారాన్ని కూడా సాగించేందుకు కాంగ్రెస్ అభ్యర్థులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ పర్యటన చేసే అవకాశముందంటున్నారు.

బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

బీఆర్ఎస్, బీజేపీలోని అసమ్మతి నాయకుల్ని కాంగ్రెస్ వైపు తిప్పుకునేందుకు జగ్గారెడ్డి ప్రయత్నాలు సాగిస్తున్నారు. శనివారం సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కృపాకుమార్, మర్యాపురం ఎంపీటీసీ బాస్కర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్, బీజేపీ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరే కాకుండా రాహుల్ గాంధీ పర్యటన రోజున బీఆర్ఎస్‌కు చెందిన కొండాపూరం ఎంపీపీ మనోజ్‌రెడ్డి, నాయకులు మల్లేశంతో పాటు టికెట్ ఆశించి భంగపడ్డ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమైన నాయకులు సైతం కాంగ్రెస్‌లో చేరనున్నట్లు చెబుతున్నారు. అదే విధంగా బీజేపీలో టికెట్ కోసం ప్రయత్నిస్తున్న కొందరు నాయకులకు పార్టీ టికెట్ ఇవ్వకపోతే భారీ ఎత్తున బీజేపీ నుంచి వలసలుంటాయని తెలుస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో ముది రాజ్ సామాజిక వర్గానికి బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఒక్కో నియోజకవర్గంలో పది నుంచి 50 వేల ఓట్ల వరకు ఉన్నాయి. వారంతా ఇప్పటి వరకు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండేది. ఈటెల రాజేందర్ పార్టీని వీడాక చాలా మంది ముదిరాజ్‌లు బీఆర్ఎస్‌కు దూరమవుతూ వచ్చారు. సంగారెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించారు. పటాన్‌చెరు నుంచి నీలం మధు బీఆర్ఎస్ టికెట్ రాకపోయే రెబల్‌గా పోటీ చేసేందుకు పాదయాత్ర చేశారు. తాజాగా నీలం మధుకు కాంగ్రెస్ నుంచి సిద్దిపేట టికెట్ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సంగారెడ్డి టికెట్ ఆశించిన మరో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కీలక నాయకుడిని కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. సంగారెడ్డి టికెట్ ఆశించిన బీజేపీ నాయకుడు కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.



నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 22 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లోకి ఎంఐఎం మాజీ నియోజకవర్గ ఇన్చార్జి



నవతెలంగాణ-జహీరాబాద్

ఎంఐఎం పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మహమ్మద్ లుక్మాన్ కాంగ్రెస్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ శాసనసభ అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ లుక్మాన్‌కు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన తోపాటు జహీరాబాద్ పట్టణంలో ఎస్‌బీ వాచ్ కాలనీ బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు బషీరుద్దీన్, నాయకులు సత్తార్, షామా ఖాన్, మూసా ఖాన్, అక్బర్, పాషా, దశ్రథ్‌లు కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ఖాజామియా, జుబేర్ ఇస్మయిల్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మురళీకృష్ణ గౌడ్, జమీలోద్దిన్, అనంత్ నవీన్ కుమార్, శుక్లవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవి ఉత్సవాల్లో పాల్గొన్న టీఎస్‌టీపీసీ చైర్మెన్ బిక్షపతి



నవతెలంగాణ-జోగిపేట

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జోగిపేట పట్టణంలో వబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద కొలువుదీరిన అమ్మవారికి రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ ప్రమోషన్ చైర్మెన్ మఠం బిక్షపతి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూజల అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అందోల్ మాజీ ఎంపీపీ హెచ్. రామగౌడ్, సాయికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు దేవి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు గంగా జోగినాథ్, డిబి. నాగభూషణం, మాజీ కౌన్సిలర్ పలుగు గోపాల్ రావు, ఎక్సైజ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చాపల వెంకటేశం, శంకర్, గణేష్, నాగరాజు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితం



నవతెలంగాణ-వట్‌పల్లి

ఎల్ఐసీ జీవిత బీమాపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని సంగారెడ్డి జిల్లా ఎల్ఐసి బ్రాంచ్ క్యాబినెట్ మెంబర్ కుమ్మరి పెద్దన్న అన్నారు. మండల కేంద్రమైన వట్టిపల్లిలో గల ఆయన నివాసంలో శనివారం విలేకరులతో పెద్దన్న మాట్లాడరు. ఎల్ఐసి జీవిత బీమా ఎంతోమంది ఏజెంట్ల జీవితాలను ఆదుకుంటున్న దన్నారు. అలాగే జీవిత బీమా పాలసీలను చేయించడం ద్వారా వారి కుటుంబాలు కూడా బతుకుతున్నాయన్నారు. రాజకీయాల కోసం ఎల్ఐసి జీవిత బీమాను నిందించడం సమంజసం కాదన్నారు. 'పెద్ద బండరాయినైనా ఎల్ఐసి ఏజెంట్లు కరిగించి.. ఒప్పించి పాలసీని కట్టిస్తారని.. అనంతరం ఒకటి రెండుమార్లు ప్రీమియం చెల్లించకపోతే పాలసి ల్యాప్స్ అయిపోతుందని దాంతో పాలసీదారులు నష్టపోతుంటారు. ఇకముందు జీవిత బీమాను కట్టడం మానివేయాలి.. ప్రభుత్వమే ప్రతీ కుటుంబానికి కావాల్సిన జీవిత బీమా ప్రీమియంను చెల్లిస్తుంది' అంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎల్ ఐసి జీవిత బీమా సంస్థ ద్వారా ఏజెంట్లతో పాటు ఉద్యోగస్తులు లబ్ధి పొందుతున్నారన్నారు. అలాంటిది ఓట్ల కోసం అసలు పాలసీనే కట్టొద్దని చెప్పడం దుర్మార్గమన్నారు. ఎల్ఐసి జీవిత బీమా పట్ల అవహేళనగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో ఏజెంట్లు, సిబ్బంది కలిసి కేటీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని ఎల్ఐసి ఆఫ్ ఇండియాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కు నమోదుకు లాస్ట్ ఛాన్స్

నవతెలంగాణ-జిన్నారం

ఓటు హక్కు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించినట్టు జిన్నారం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ తెలిపారు. 1అక్టోబర్ 2023 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఈనెల 31లోపు తమ ఓటు హక్కు కోసం ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుకునే అవకాశం ఉందన్నారు. ఎలక్షన్ కమిషన్ కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

నవతెలంగాణ-సంగారెడ్డి

యువతకు ఇచ్చిన హామీలు విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కసుకుంట్ల శంకర్ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభను ఆనంద్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల ముందు యువతకు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని, ప్రభుత శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి రాగానే ఆ హామీలన్నింటినీ బీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగుల చేతిలో బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం ఖాయమ న్నారు. నిరుద్యోగుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. యువత పెద్ద పెద్ద చదువులు చదివి, ఇక్కడ ఉపాధి లేక విదేశాలకు కూలీలుగా వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ శాఖలలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదని, దీని మూలంగా ఉపాధి లేని నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు బీఆరఎస్ ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలోద్దీన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను అంత మొందించే సమయం ఆసన్నమైనదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు. ఓటు ద్వారా బీఆర్ ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అశోక్, మహబూబ్, దత్తురెడ్డి, సంజయ్, ప్రేమ్, విఠల్ రెడ్డి, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీల ఫ్లెక్సీ, వాల్‌పోస్టర్ల తొలగింపు

నవతెలంగాణ-ఝరాసంగం

ఎన్నికల నియమావళి కోడ్ అమల్లోకి వచ్చి పది రోజులు గడుస్తున్నా.. ఎన్నికల నియమావళి కోడ్ అమలు కావడం లేదని శుక్ర, శనివారాల్లో 'ఎన్నికల కోడ్ గాలికి!', 'అడుగడుగునా ఎన్నికల ఉల్లంఘనలే..!' శీర్షికన నవతెలంగాణలో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి కేంద్ర అధికార పార్టీ ఫ్లెక్సీ, బొప్పన్‌పల్లి, బోరేగావ్ గ్రామాల్లో వాల్‌పోస్టర్లను శనివారం తొలగిం చారు. ఎన్నికల కోడ్ పై కథనాలు ప్రచురించడంతో మండల అధికారులు అప్రమ త్తమై పలు గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను సందర్శించి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో వాల్ పోస్టర్ల తొలగింపుపై పలువురు నవతెలంగాణకు అభినందనలు తెలిపారు.



నూజివీడు వారి 'నవనీత్'తో అధిక ఆదాయం

నవతెలంగాణ-రాయపోల్

నూజివీడు కంపెనీ ప్రవేశపెట్టిన 'నవనీత్' వెరైటీతో పత్తి రైతులు అధిక దిగుబడి సాధించడంతోపాటు.. మంచి ఆదాయాన్ని పొందవచ్చని ఆ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. రాయపోల్ మండల కేంద్రంలోని ఓ రైతు సాగు చేస్తున్న 'నవనీత్' వెరైటీ రకం పత్తి పంటను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ 'నవనీత్' వెరైటీతో త్వరగా క్రాప్ వచ్చి.. రెండో పంటను కూడా వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే చీడ పీడలను, రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకుని మంచి పంట వస్తుందన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ.. చేను చాలా బాగా పెరిగిందని.. గూడ, కాయలు కూడా మంచిగా వచ్చాయన్నారు. ఎలాంటి రోగాల బారిన పడకుండా చెట్టు ఏపుగా పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు కంపెనీ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, టెర్రిటరీ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- ఘనంగా పోలీసు అమరవీరులకు నివాళ్లు..



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ.. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి, అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని జిల్లా ఎస్పీ చిన్నూరి రూపేష్ అన్నారు. శనివారం పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 1959 అక్టోబర్ 21న సీఆర్‌పీఎఫ్ ఎస్సై కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా.. చైనా ఆర్మీ దొంగదాడి చేసి 10 మందిని హతమార్చిందన్నారు. అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతీయేడు అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే)గా పాటిస్తున్నామన్నారు. నాడు ఒక్కొక రాష్టంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవని.. మన రాష్ట్రంలో నక్సలిజం తీవ్ర ప్రభావం ఉండేదన్నారు. ఆ సమయంలో ఎంతోమంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. పొరుగున వున్న మహారాష్ట్ర, ఛాతీస్‌ఘడ్, అస్సాం లాంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల్లోనూ ఎంతో మంది జవాన్ల అసువులు బాసారన్నారు. జమ్ముకాశీర్ లాంటి రాష్ట్రా ల్లో పాకిస్తాన్ ప్రేరిపిత ఉగ్రవాదంతో ఎంతో మంది పోలీ సులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయ కుండా ఉగ్ర ముకలను హత్యమారిచి తమ తనువును చాలిం చాన్నారు. ఆనాటి వారి ప్రాణ త్యాగల వల్లే నేడు మనం స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో (189) మంది వీరమరణం పొందారని.. వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు.

సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు వీర జవాన్లు వివిధ సంఘటనల్లో తీవ్రవాదులు, అసాంఘీక, సంఘవిద్రోహ శక్తుల దుశ్చర్యలకు బలి అయ్యారన్నారు. అందులో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన జంగయ్య, సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎల్లయ్య, జిన్నారం పోలీస్ స్టేషన్‌కు చెందిన సత్య నారాయణ, కంగ్టి పోలీస్ స్టేషన్‌కు చెందిన సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించి వీరమరణం పొందారన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలకు సంక్షేమం, ఆర్థిక పరమైన ప్రయోజనాలను చేకూరేలా చేయడం, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తున్నదన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ 'జాతీయ ఐక్యత దినోత్సవం' వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువ య్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.అశోక్, రాములు నాయిక్, డీఎస్పీ రమేష్ కుమార్, జహీరాబాద్ డీఎస్పీ రఘు, పటాన్‌చెర్ డీఎస్పీ పురుషోత్తం, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి, ఎఆర్ డీఎస్పీ జనార్ధన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్ శివలింగం, విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, సై వెంకట కిషోర్, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐలు రాజశేఖర్, రామరావ్, హన్మిరెడ్డి, జిల్లా సీఐలు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్తారు



నవతెలంగాణ-సంగారెడ్డి

బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్న వ్యక్తులకు ప్రజలే బుద్ధి చెప్తారని సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. మీరే అభ్యర్థులు అనుకుని తన విజయం కోసం పని చేయాలని కోరారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఐదేండ్ల నుంచి ప్రజలకు కనిపించకుండా.. చిల్లర వాగ్దానాలు చేస్తూ ఏ ఒక్కటి నెరవేర్చకుండా జగారెడ్డి నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. తాను ఎన్నికల్లో ఓడిపోయి నప్పటికీ.. ఐదేండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశానన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే మరిన్ని సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నిండు మనసుతో తనను ఆశీర్వదించాలి అని కోరారు.అనంతరం ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. లీడర్ కావాలా.. బ్రోకర్ కావాలా అని అన్నారు. ఐదు సంవత్సరాల్లో ఐదు సార్లు అయినా సంగారెడ్డికి రాని ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది జగ్గారెడ్డి మాత్రమే అన్నారు.సంగారెడ్డిలో జగ్గారెడ్డికి ఈసారి డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి తాను సంగారెడ్డి ప్రజలకు ఏం చేశాడో చెప్పాలన్నారు. టీఎన్జీవో మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు పార్టీకి దూరం కాలేదని.. ముదిరాజ్‌లకు అనేక సముచిత స్థానం కల్పిస్తూ చట్టసభలో అవకాశం కల్పిస్తున్నదన్నారు. విభేదాలు పక్కన పెట్టి చింతా ప్రభాకర్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంగుల రవి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి, అనురాధ రెడ్డి, లక్ష్మీ, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో అభివృద్ధి



నవతెలంగాణ-జిన్నారం

సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, ఉప సర్పంచ్ మమతా పెంటేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన కుమార్‌లు అన్నారు. జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం, చెట్ల పోతారం గ్రామాలకు సంబంధించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. పరస్పరం సహాయ సహకారాలు, సమిష్టి కృషి, రాజకీయాలకతీతంగా కలిసికట్టుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రకాష్ చారి బృందాన్ని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన కుమార్ ముదిరాజ్, జిన్నారం మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, మద్దూరి పెంటేష్, శ్రీరాములు,గడ్డపోతారు మత్స్యశాఖ అధ్యక్షులు బాలుగారి నర్సింలు, వార్డు సభ్యులు ముదిరాజ్ సంఘాల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



నేడు మండంలో ఎమ్మెల్యే ప్రచారం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని 8 గ్రామాల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు నేడు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రచార ఏర్పాట్లను రవీందర్ పరిశీలించారు. ఉదయం 9.30 గంటలకు చీకుర్తి నుంచి ప్రచారాన్ని మొదలు పెడతారన్నారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, ఎన్నికల ఇన్‌ఛార్జి దేవీ ప్రసాద్, కార్పొరేషన్ చైర్మెన్‌లు తన్వీర్, నరోత్తం లు పాల్గొంటారన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు భాస్కర్, పాండురంగ రావుపాటిల్, గౌసొద్దిన్, బసవరాజ్ పటేల్, సుధాకర్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,సంగమేష్ తదితరులు ఉన్నారు.

గీతంలో దాండియా జోష్

- ఘనంగా దసరా సంబరాలు
- సృజనాత్మకతను చాటిన విద్యార్థులు





నవతెలంగాణ-పటాన్‌చెరు

నవరాత్రుల పవిత్రమైన రోజులను జరుపుకోవడానికి మంత్రముగ్దులను చేసే దాండియా జోష్ కార్యక్రమాన్ని శనివారం హై దరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాలలో భాగంగా జరిగిన ఈ ఉత్సాహ భరితమైన వేడుక నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించడమే గాక అన్నివర్గాల విద్యార్థులను ఒకచోట చేర్చింది. ప్రాంగణమంతా ఉత్సాహ భరితమైన వాతావరణంతో నిండిపోవడంతో పాటు విద్యార్థులలో కోలాహలం కనిపించింది. దుర్గాదేవి పూజతో ప్రారంభమైన దాండియా నృత్య ప్రదర్శన ఉత్తేజకరంగా సాగింది. రంగురంగుల సంప్రదాయ వస్త్రధా రణలో వచ్చిన విద్యార్థులు ఐక్యంగా వేడుకలను నిర్వహిస్తూ, ఉత్సా హంగా, ఆనందంతో కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమం కేవలం నవరాత్రి వేడుక మాత్రమే కాదని, విద్యార్థులు తమ ఆందోళనలను మరచిపోవడానికి కూడా దోహదపడుతుందని స్టూడెంట్ లైఫ్ సీనియర్ మేనేజర్ సమీర్ ఖాన్ అభిప్రాయపడ్డారు. పాపాలను లేదా చెడు లక్షణాలను వదిలించుకోవడంలో దసరా ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటూ విద్యార్థులు ఆనందాన్ని అనుభవించే వాతావరణాన్ని సృష్టించాలని తాము కోరుకుంటున్నట్టు ఆయన చెప్పారు.విద్యార్థులు తమలో నిబిడీకృతంగా ఉన్న నృత్య మెళకువలను ప్రదర్శించి, పండుగ వేళ ఉత్సాహంతో ఉల్లాసంగా గడిపి అందమైన జ్ఞాపకాలతో చిరునవ్వులు చిందిస్తూ ఇంటి ముఖం పట్టారు. విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించడానికి, వారి ప్రతిభ, అభిరుచులను పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని ఈ వేడుకల నిర్వహణ ద్వారా చాటింది. దాండియా వంటి సృజనాత్మక వేడుకల నిర్వహణ ద్వారా సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, విద్యార్థులలో తమకంటూ ఒక భావాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఘనంగా బతుకమ్మ సంబురాలు







నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో పలు రకాల పూలతో ముస్తాబు చేసిన బతుకమ్మలను సాయంత్రం వేళ ఒక్కదగ్గర పెట్టి జాన పదాలతో బతుకమ్మ ఆడారు. మండల కేంద్రమైన పుల్కల్‌లో బతుకమ్మ నిమజ్జనం కోసం సర్పంచ్ శ్రావణ్ కుమార్ దగ్గరుండి రెండు చెరువులపై ప్రత్యేక ఏర్పాటు చేశారు.

న్యాల్‌కల్ : మండలంలోని న్యాల్‌కల్, రేజింతల్, ఖలీల్ పూర్‌తో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. కోలాటలతో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా గడిపారు.

మునిపల్లి : మండలంలోని బుసారెడ్డిపల్లి, గొర్రెగట్టు గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు. రకరకా పువ్వులతో మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో బతుకమ్మలు పేర్చి ఆటపాట ఆడారు. సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న శశి కుమార్, వీరమణి సంగమేశ్వర్, ఉప సర్పంచ్ వీరన్నపాటిల్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

జిన్నారం : మండల పరిధిలోని ఊట్లలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వాడవాడల్లో బతుకమ్మలతో మహిళలు భారీగా ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. బతుకమ్మ పాటలు.. ఉయ్యాల పాటలతో గ్రామంలో సందడి వాతావరణం కనిపి ంచింది. సంప్రదా యబద్ధంగా అందంగా పేర్చిన బతుక మ్మలతో ఊరేగింపు కార్యక్రమం అనంతరం భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లి చెంతకు బతుకమ్మలను సాగనంపారు. దేవాలయాల వద్ద ఈ సందర్భంగా కోలాహల వాతావరణం కనిపించింది.

దసరా తర్వాత నీలం మధు రెండో విడత పాదయాత్ర



నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్న నీలం మధు ముదిరాజ్ రెండో విడత పాదయాత్రను దసరా తదుపరి నిర్వహించనున్నట్లు జిన్నారం మండల్ ఎన్ఎమ్ఆర్ యువసేన నేత సుంకర బోయిన మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుమ్మడిదల మండలం కొత్తపల్లి నుంచి ప్రారంభించిన మొదటి విడత పాదయా త్రకు అశేష జన స్పందన వచ్చిందన్నారు. 'మీ ఇంటి ముందుకు.. మీ కొడుకు' అన్న నినాదంతో వెళ్లిన నీలం మధు ముదిరాజ్ బృందానికి ఆయా గ్రామాల వారీగా బ్రహ్మరథం పట్టారన్నారు. కాగా దసరా తదుపరి రెండో విడత పాదయాత్రను ప్రారంభిస్తారని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని.. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోమారు బీఆర్ఎస్ జెండా ఎగరాల్సిందేనని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి శనివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో లేని సంక్షేమ పథకాలు, గతంకంటే ఊహించని స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను.. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ఒక్కసారిగి బేరీజు వేసుకోవాలన్నారు. తాగు, సాగు నీరు కోసం ప్రాజెక్టలను, ఉపాధి కల్పనలో భాగంగా పట్టణాలను పారిశ్రామిక రంగాలుగా తీర్చిదిద్దే క్రమంలో టీ హబ్ వంటి అనేక సంస్థలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల సగటు జీవన ప్రమాణాలు పెంచుతూ దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందనాన్రు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



నవతెలంగాణ-కొండాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) అన్నారు. అధికారంలోకి వస్తే.. నియోజకవర్గంలోని 40 వేల మంది పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను ఇస్తానని హామీ ఇచ్చారు. కొండాపూర్ మండల పరిధిలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎంపీటీసీల ఫోరం కొండాపూర్ మండలాధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ కృపా కుమార్, బీఆర్ఎస్ కొండాపూర్ మండల యూత్ అధ్యక్షుడు సడాకుల కుమార్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్, నిబంధనల పేరుతో తనను ఇబ్బంది పెడితే తన సతీమణి నిర్మలారెడ్డి ఎన్నికల పోటీలో ఉంటుందని.. తనను గెలిపించాలన్నారు. తాము అధికారంలోకి వస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలకు పొజిషన్ చూపిస్తానన్నారు. జర్నలిస్తుందరికీ ఇండ్ల స్థలాలిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిర్మల రెడ్డి, కాంగ్రెస్ మండల ఇన్చార్జి అధ్యక్షులు వై ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రామా గౌడ్, నాయకులు అనంత కిషన్, ఎంపీటీసీ నరసింహారెడ్డి, సొసైటీ చైర్మెన్ మాణిక్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ నరసింహారావు దేశ్పాండే, సర్పంచ్లు వెంకటేశంగౌడ్, మల్లారెడ్డి, నాయకులు నర్సింలు, ప్రభుదాస్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 22 అక్టోబర్ 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ రాజీనామా వాపస్
ఎంపీటీసీ హెలియ నాయక్



నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలంలోని పోతాన్‌పల్లి ఎంపీటీసీ హాలియ నాయక్ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని తన రాజీనామాను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. శనివారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మెదక్ పార్లమెంటు సభ్యులు, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, కొత్త ప్రభాకర్ రెడ్డిని మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిశారు. ఎంపీటీసీలకు అండగా ఉంటానని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. హెలియ నాయక్ మాట్లాడుతూ తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి అధిష్టానం పిలుపుమేరకు, ఎన్నికల ప్రచారంలో పాల్గొని దుబ్బాక నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేస్తామని తెలిపారు.

సరైన పత్రాలు లేనందున డబ్బు జప్తు



నవతెలంగాణ-నార్సింగి

సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగడానికి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. నార్సింగి ఎస్సై అహ్మద్ మోహిఉద్దిన్ సిబ్బంది తో కాస్లాపూర్ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చి నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు వెళుతున్న అశోక్ లీలాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహన డ్రైవర్ ఎండీ సమీర్ తండ్రి ఎండీ సలీం, అసిఫ్ నగర్, ఝిర్రా, హైదరాబాద్ నివాసి వద్ద నుంచి ఎనభై వేల రూపాయల లభ్యమవగా, వాటికి సంబంధించిన సరైన పత్రాలు చూప లేక పోవడం తో ఆ డబ్బును జప్తు చేశారు. జప్తు చేసిన ఎనభై వేల రూపాయలను ఎన్నికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ కు అప్పజెప్తామని, సరైన పత్రాలు చూపి డబ్బులు తిరిగి పొందవచ్చని నార్సింగి ఎస్సై అహ్మద్ మోహిఉద్దిన్ తెలిపారు.

ఎన్నికల సంఘం ఫ్లెక్సీలో గులాబి టవల్..



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని పలుచోట్ల ఓటు ప్రత్యేకతను తెలియ జేస్తూ ప్రజల్లో అవగాహన పెంచే ందుకు ఎన్నికల సంఘం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసింది. అయితే సంగారెడ్డి కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన 'రైతన్నకు విజ్ఞప్తి.. మనమందరం ఓటేద్దాం' అనే ఫ్లెక్సీలో గులాబి టవల్ వేసుకుని వ్యక్తి ఫోటో ఉండడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. ఇది గులాబీ పార్టీకి ఓటేయాలే అనే విధంగా ఉన్నదని చర్చలు మొదలయాయ్యి. సహజంగా రైతన్న చిహ్నంగా ఆకుపచ్చ రంగు ఉంటుందని.. కానీ ఎలక్షన్ కమిషన్ వేసిన ఫ్లెక్సీకి గులాబీ కలర్ రంగుతో గల టవల్ ఉండడంతో.. వెంటనే ఆ ఫ్లెక్సీని తొలగించాలని పలువురు కోరుతున్నారు.



బతుకమ్మ సంబరాల్లో పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండల్ ఫసల్వాది గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వ హించారు. ఆడపడుచులు వలు రకాల పూలతో ముస్తాబు చేసిన బతుక మ్మలను ఒక్కదగ్గరికి చేరి.. ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో నాంచారి లక్ష్మగౌడ్ పరమపదించారు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకుడు హైకోర్టు న్యాయవాది గౌ॥శ్రీ తాళ్ళపల్లి రాజశేఖర్ రూ.5 వేలు, నిజాంపేట్ మండలం జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ రూ.5 వేలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు రాజేశ్వర రెడ్డి,, గజం రాజు, రవి గౌడ కులస్తులు మాజీ సర్పంచ్ యాదగౌడ్,బి శీను గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి పూజలు

నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్‌లో శనివారం పెద్దమ్మ ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో పెద్దమ్మ అలయ నిర్మాణంలో భాగంగా గర్భగుడి, అంతర్ ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్, పురం సత్యానారాయణ, శ్రీశైలం, రాజు, నత్తి బాలరాజు, సత్యనారాయణ, రమేష్‌లు పాల్గొన్నారు.



రాజరాజేశ్వరిమాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దుర్గా నవరాత్రులను పురస్కరించుకొని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాతను ఏర్పాటు చేయటం అనాదిగా ఆనవాయితీగా వస్తుంది. శనివారం దుర్గమ్మ రాజరాజేశ్వరి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఏడు 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజల తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కేంద్రానికి చెందిన సుతారి వజ్రమని, సుతారి రాజకుమార్ మంజుల దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి భక్తుల కొరకు అన్నప్రాసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మహిళలకు ప్రత్యేక పండుగ బతుకమ్మ



నవతెలంగాణ-నార్సింగి

బతుకమ్మ పండుగ మహిళలకు మాత్రమే ఉన్న ప్రత్యేక పండుగ అని మహిళలకు బతుకమ్మ ప్రత్యేక వరం లాంటిదని ఎంపిపి చిందం సబిత రవీందర్ అన్నారు. తెలంగాణ మహిళలు ప్రత్యేకంగా ప్రకృతి లో పూసే అందమైన పూలను పేర్చి గౌరమ్మ తల్లిని పూజించి, ప్రకృతి లో మమేకమై, ప్రకృతిని పూజిస్తూ సంతో షంగా జరుపుకునే అధ్భుతమైన పండగ బతుకమ్మ పండుగ అని అన్నారు. తొమ్మిది రోజులు గౌరమ్మ తల్లి ను పూజిస్తూ ఎంగిలి పూల బతుకమ్మ తో మొదల ుపెట్టి చివరి రోజు సద్దుల బతుకమ్మ తో ఉత్సవాలు ముగిస్తారని, చివరి రోజు బత ుకమ్మ చాలా ప్రత్యేక మైనదన్నారు. మహిళలందరికీ ఎంపీపీ సబిత సద్దుల బతు కమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపుతూ, గౌరమ్మ తల్లి, దుర్గామాత అంద‌రిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు కలిగించాలని కోరుతున్నానన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-చేగుంట

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి తిరిగి పార్టీలో చేరిన దుబ్బాక నియోజకవర్గ చేగుంటకు చెందిన తీగల్ల భూమలింగం గౌడను హైదరాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు శనివారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూమి లింగం గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతున్నదని, తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి తాగు నీరు,24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా ఇలా అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే సాధ్యమైందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రతిపక్ష స్థానం కోసం పోటీ పడుతున్నాయని చెప్పారు. దుబ్బాకలో బిఆర్ఎస్ జండా ఎగరబోతున్నదని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఫిర్యాదులపై వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు 2023 సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ఫిర్యాదుల పరిష్కారం, సిజర్స్ కమిటీ, డిజీసి సమావేశం, వివిధ రకాల అనుమతులు, సీ -విజిల్, ఎన్నికలకు సంబంధించి తదితర అంశాలపై శనివారం ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి అంజనీ కుమార్ యాదవ్, హైద్రాబాద్ లోని ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం మెదక్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం



నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణ తీర్చుకోవడానికి పార్టీలకతీతంగా తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నరసింహరావు అన్నారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎంఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఏం.నరేందర్‌రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు చినపాపిని రామా గౌడ్, శ్రవణ్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు అతినారం రాము, కవ్వం రవీందర్ రెడ్డి, మ్యకల యాదగిరితో పాటు సుమారు 500 మంది నాయకులు పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి శ్రీనివాస్ గౌడ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రభుత్వ భూములను గుమ్మడిదల, జిన్నారం తదితర మండలాల్లో నేడు లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గమైన పాలనను అంతమొందించాలంటే కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మార్చుతామన్నారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎం.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసినప్పటికీ.. కొందరు మండల నాయకులు తనపై దుష్ప్రచారం చేశారని.. అలాగే నిరుపేదలకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతితో పాటు పలు సంక్షేమ పథకాలను ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని.. దీంతో మనస్తాపం చెంది పార్టీ మారినట్టు చెప్పారు. కాటా శ్రీనివాస్ గౌడ్ సహకారంతో త్వరలో మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా కష్టపడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, మద్ది ప్రతాప్ రెడ్డి, పడమటి రవీందర్ రెడ్డి, నిమ్మ సంతోష్ రెడ్డి, సుమన్ రెడ్డి, సంఘం కుమార్, కుంటి వెంకటేష్, బాలచందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

28న మెదక్‌కు మందకృష్ణ మాదిగ రాక



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న మాదిగల విశ్వరూప మహా రథయాత్ర ఈనెల 28న మెదక్ జిల్లా కేంద్రంకు చేరుకోనున్నట్లు మెదక్ జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్, మెదక్ జిల్లా సీనియర్ నాయకుడు అస్తరిగల్ల బాలరాజ్ పేర్కొన్నారు. శనివారం మెదక్ టీఎన్జీఓ భవనంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. మహా యాత్రలో మందకృష్ణ మాదిగ మెదక్ కు రావడం జరుగుతుందని, జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలతో పాటు సామాజిక న్యాయాన్ని ఎస్సీ వర్గీకరణ సమర్ధించే శ్రేయోభిలాషులు, గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకుల ందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధనకై ముందస్తు భవిష్యత్ ఉద్యమాలు, ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ సభ వేదికగా మారనుందని తెలిపారు. రాజకీయ పార్టీలు నూతనంగా ఏర్పడే ప్రభుత్వాలు, మాదిగలకు ప్రాధాన్యం కలిగించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మెజార్టీ మాదిగల ఓటర్ల ద్వారా ఓటమి లక్ష్యంగా సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈనెల 28న జరిగే రథయాత్ర కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు మురళి, మెదక్ జిల్లా నాయకులు యాదగిరి మాధవ్, జిల్లా నాయకులు పరశురాముడు, మాధవి, సంజీవ్, ప్రభాకర్, ప్రవీణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు



నవతెలంగాణ-మెదక్

సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. ర్యాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈసీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏ టు జెడ్ మోటార్స్ దసరా, దీపావళి ధమాకా



నవతెలంగాణ-చేగుంట

కొనుగోలుదారులకు తక్కువ డౌన్ పేమెంట్తో వాహన సౌకర్యం అందించాలనే దృఢ సంకల్పంతో హీరో కంపెనీవారు దసరా, దీపావళి మెగా ఎక్స్చేంజ్ అండ్ లోన్ సౌకర్యాన్ని కల్పించారు. చేగుంట పట్టణ కేంద్రం రామయంపేట్ రోడ్ లో ఏ టు జెడ్ మోటార్స్ వారు హీరో కంపెనీ దసరా, దీపావళి మెగా ఎక్స్చేంజ్ అండ్ లోన్, సౌకర్యాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవచ్చు. శనివారం ఏ టు జెడ్ షో రూమ్ ముందు టెంట్ల కింద వాహనాలను పెట్టి హీరో వారి సౌకర్యాన్ని ప్రచారం చేస్తున్నారు. పాత వాహనాలు తీసుకొని కొత్త వాహనాలను తీసుకోవచ్చు, పాత వాహనం, కొత్త వాహనానికి కూడా లోన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఏ టు జెడ్ మోటార్ హీరో షోరూం డీలర్ మహమ్మద్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఈ దసరా, దీపావళి ఆఫర్ నిర్వహిస్తున్నారు. వారు మాట్లాడుతూ వాహనానికి రూ.10 వేల డౌన్ పేమెంట్ చేస్తే స్పాట్ డెలివరీ, లోన్స్ సౌకర్యం, అతి తక్కువ డౌన్ పేమెంట్, లో రేట్ అఫ్ ఇంట్రెస్ట్, సింపుల్ డాక్యుమెంటేషన్‌తో ఈ వాహన సౌకర్యం కల్పిస్తున్నామని, ఆసక్తి గల వినియోగదారులు, పాత వాహనం తీసేసి కొత్త వాహనం కొనుగోలు చేసే వాహనదారులకు ఈ శుభవార్తను తెలియజేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూములకు చట్టబద్రత కల్పిస్తాం



నవతెలంగాణ-ఝరాసంగం

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా అసైన్మెంట్ భూములన్నింటికీ ప్రత్యేక జీవో కల్పించి.. చట్టబద్రత చేసి సర్టిఫికెట్లను అందజేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కన్ను బీడకన్నె గ్రామంపై పడిందని.. ఎలాగో వీటిని లాక్కోవాలని చూస్తున్నాడని విమర్శించారు. 'వస్తున్న మీకోసం' ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బొడకన్నె, వనంపల్లి, పుర్రె నాయక్ తండ, కక్కర్ వాడ గ్రామాల్లో చంద్రశేఖర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే హరీశ్‌రావు అనే దొంగకు తాళం ఇచ్చినట్టు అవుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలే ఇప్పటివరకు నెరవేర్చలేదని, మళ్ళీ ఇప్పుడు కొత్తగా ప్రజలకు ఎం చేస్తాడని మండిపడ్డారు. కేసీఆర్ అధికారాన్ని నిలుపుకోవడానికి బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అందుకే కేంద్రం కేసీఆర్ చేసిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వందరోజుల్లో గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఏ విధంగా ఆశీర్వదించారో, అదే విధంగా తెలంగాణలో కూడా ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీడకన్నె గ్రామంలో ఇద్దరు వార్డు మెంబర్‌లతోపాటు కార్యకర్తలు, నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉజ్వల్ రెడ్డి, మండలాధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్, ఎంపీపీ కటికే దేవదాస్, వైస్ ఎంపీపీ మల్లన్న పటిల్, నాయకులు, ఉదయ్ శంకర్ పాటిల్, శంకర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆవుల రాజిరెడ్డి సుడిగాలి పర్యటన



నవతెలంగాణ- కొల్చారం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి శనివారం కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రం కొల్చారంతో పాటు పోతంశెట్టిపల్లి, కిష్టాపూర్, పైతర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంట పాల వద్ద ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాబన్న గారి యాదవ రెడ్డి తండ్రి యాభన్న గారి సుదర్శన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన యాదవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, కొడిపల్లి మండల అధ్యక్షులు దన్ సింగ్ నాయక్, ఎన్ ఎస్ యుఐ నాయకులు చక్రి గౌడ్, మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

సిద్దిపేట

4

ఆదివారం | 22 అక్టోబరు 2023 | www.navatelangana.com

జీపీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేసిన సర్పంచ్ రమేష్



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ళ గ్రామ పంచాయితి కార్యాలయంలో శనివారం సర్పంచ్ గాజుల రమేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ దసరా పండుగలను పురస్కరించుకొని గ్రామపంచాయితి కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని వీధులలో చెత్తాచెదారం లేకుండా రోడ్లను శుభ్రం చేస్తూ ప్రజలు దోమల భారిన పడకుండా ఎల్లవేళల కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కేతిరెడ్డి బాల్‌రెడ్డి, తాళ్ళపల్లి ఎల్లయ్య, వార్డు సభ్యులు గాజుల రవీందర్, కోనవేని మంజుల రాజు, ఈగ మల్లయ్య, గ్రామస్థులు బత్తిని వెంకన్న, చేపూరి సుధాకర్, చేపూరి ముత్యం, ముంజ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు, ఆడపడుచులకు మంత్రి హరీశ్‌రావు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మని అన్నారు. మన పండగ, మన సంస్కృతిని చాటి చెప్పే పండగను కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు.

ముళ్ల చెట్లతో ప్రయాణికులకు ఇబ్బందులు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మీనాజీపేట్ గ్రామ శివారు నుంచి తునికి ఖల్సా వెళ్ళే దారిలో ముళ్లచెట్లతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులకు ఎదురుగా భారీ వాహనం వస్తే రోడ్డు పక్కనే ఉన్నటువంటి ముళ్ల చెట్ల కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు ఇరువైపులా పెరుగుతున్న ముళ్ల చెట్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే

- కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్



నవతెలంగాణ-మిరుదొడ్డి

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రం ప్రభుత్వాలు చేస్తున్న విధానాలు ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలతో పాటు అనేక రకాలుగా పేద ప్రజలపై బీజేపీ ప్రభుత్వం భారం వేస్తుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత పేదలపై అధిక ధరలు పెంచుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల అధ్యక్షుడు రాజేశం, వెంకట్ గౌడు, బాల నరస గౌడ్, మహేష్, సుదర్శన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మేకల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని బీఆర్ఎస్‌పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లప్పుడు అమ్మవారి దీవెనలతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండలన్నాను. ఆయనతో పాటు శ్యామ్ సుందర్, ఉప్పరి నర్సింగరావు, వెంకటేష్, కార్తీక్ పంతులు శంకర్, దొడ్డాచారీ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన కుమ్మరి రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శనివారం మర్కుక్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, రూ.10 వేల ఇవ్వగా, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి, ఆకుల అనిల్, శ్రీనివాస్ గౌడ్, తదితరులున్నారు.

బీజేపీలో చేరిన యువత



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన మిరుదొడ్డి మండలం నుంచి సుతారి పరశు రాములు, ఉషిక మహేష్, మిరుదొడ్డి, అక్బర్‌పేట, భూంపల్లి మండలకు చెందిన పలువురు రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలలో దుబ్బాక నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, నియోజకవర్గ అభివృద్ధి రఘునందన్ రావుతోనే సాధ్యమని ఉద్దేశంతో బీజేపీలో చేరామన్నారు.

ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలి

- మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి కలీమొద్దీన్

నవతెలంగాణ-తొగుట



ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి మండపం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానన్నారు. సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటిసి వేల్పుల స్వామి, ఉపసర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉళ్లేం గల సాయి కుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు అంతంతే?

- ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్న తూతూ మంత్రంగా చర్యలు
- బాధితునికి పూర్తిస్థాయిలో న్యాయం చేయని అధికారులు
- న్యాయం చేయాలని బాధితుడి బండి రామయ్య విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

అనుమతులు ఒకరికి ఉంటాయి. మరోకరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతారు. ఇదేంటంటే అధికారుల అనుమతుల మేరకే నిర్మాణం చేపడుతున్నామని నిర్మాణదారులు బెదిరింపులకు గురిచేస్తారు. తీరా నిర్మాణం పూర్తయ్యేవరకు అసలైన బాధితులకు అన్యాయం జరుగుతుంది. అన్యాయం జరిగింది న్యాయం చేయాలని బాధితులు అధికారులకు ఫిర్యాదు చేస్తే.. ఫిర్యాదు మేరకు అక్రమ నిర్మాణ స్థలాన్ని సందర్శించి చట్టపరమైన చర్యలు చేపడుతామని బాధితునికి అధికారులు హామీ ఇస్తారు. అధికారులను నమ్ముకుని అమాయకుడైన బాధితుడు ఎదురుచూస్తాడు. కాలయాపనతో అధికారులు విధులు నిర్వర్తిస్తారు. సార్..న్యాయం చేయాలని అధికారుల చుట్టూ బాధితుడు తిరుగుతూనే ఉంటాడు. అధికారులు చర్యలు చేపడుతున్నట్టు అక్రమ నిర్మాణదారునికి నోటీసులు జారీ చేస్తారు. మేం నోటీసులు ఇచ్చినట్టే ఇస్తాం.. నువ్వు తీసుకున్నట్టు తీసుకో లేకపోతే లేదు. మా విధి మేం నిర్వహిస్తున్నామంటే? నిర్వహిస్తున్నాం.. అంటూ అక్రమ నిర్మాణదారుడికి వత్తాసు పలుకుతున్నారనేది జగమేరిగిన సత్యం. ఫిర్యాదు స్వీకరించిన అధికారులు మాత్రం చట్టపరమైన చర్యలు చేపట్టడంలో మా చేతుల్లో ఏమి లేదంటూ అధికారులు అంతంతా మాత్రంగానే వ్యవహరిస్తూ దాటవేసే దోరణి అవలంభిస్తున్నట్టు బాధితులు వాపోతున్నారు. బాధితులకు అధికారులు న్యాయం చేస్తారా? లేకా అక్రమ నిర్మాణదారులకు దోచి పెడుతున్నారనేది మాత్రం అంతుచిక్కడం లేదు. మండల కేంద్రానికి చెందిన బాధితుడు బండి రామయ్య తన స్వంత స్థలాన్ని అక్రమించి ఇతరులు అక్రమ నిర్మాణం చేపడితే న్యాయం చేయాలని డిసెంబర్ 19 2022న సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాడు. అక్రమ నిర్మాణం చేపట్టిన స్థలాన్ని అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి సందర్శించి అక్రమ నిర్మాణదారుడికి నాలుగు సార్లు నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్న అధికారులు బాధితుడికి న్యాయం చేయడంలో అలసత్వం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని. సమాచార హక్కు చట్టం ద్వారా అక్రమ నిర్మాణదారుడిపై అధికారుల చేపట్టిన చట్టపరమైన చర్యల వివరాలడిగినా ఇవ్వడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అక్రమ నిర్మాణదారుడికి అధికారులు అండగా నిలుస్తూ అన్యాయం చేస్తున్నారని, ఇప్పటికైనా సంబందిత జిల్లాధికారులు సత్వరం స్పందించి అక్రమ నిర్మాణంపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు. అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితునికి న్యాయం చేస్తారో?లేక అక్రమ నిర్మాణదారుడికి అండగా నిలిచి అన్యాయం చేస్తారో వేచి చూడాలి.

ధ్రువపత్రాలు సమర్పిస్తే చర్యలు

బాధితుడు బండి రామయ్య ఫిర్యాదు మేరకు నిర్మాణదారుడికి నోటీసులు అందజేసి పనులు నిలిపివేశాం. బాధితుడి స్థలానికి సంబంధించిన అధికారిక



అధారమైన ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించాం. నేటి వరకు ధ్రువపత్రాలు బాధితుడు సమర్పించలేదు. ధ్రువపత్రాలు సమర్పించిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపడుతాం.

- విష్ణు వర్ధన్,ఎంపీఓ బెజ్జంకి

రాజ్యాంగబద్ధంగా పదవులు అనుభవిస్తూ

- ప్రజాస్వామ్యానికి తూట్లు
- ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-మిరుదొడ్డి

రాజ్యాంగబద్ధంగా పదవులు అనుభవిస్తున్న వారు ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్నారని ఎమ్మెల్యే రఘునందన్ రావు మండిపడ్డారు. అక్బర్‌పేట, భూంపల్లి మండల కేంద్రంతో పాటు బేగంపేట, గుర్రాల పల్లి గ్రామాల్లో శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చరవాణిల ద్వారా కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రజల్ని ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. అందుకు సంబంధించిన ఆడియో రికార్డులు సైతం తమ వద్ద ఉన్నాయన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు బాధ్యతాయుతంగా కృషి చేశానన్నారు. శాసనసభ ఎన్నికల్లో సైతం తనను అధిక ఆధిక్యంతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు బీజేపీలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాలేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కృష్ణ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్



నవతెలంగాణ-మిరు దొడ్డి

తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావుతో పాటు వి6 ఛానల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట, భూంపల్లి స్టేషన్లో ఈ మేరకు వారు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపఎన్నికల సమయంలో సైతం దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలని మభ్యపెట్టి స్వార్ధ రాజకీయాలు చేస్తున్న రఘునందన్ రావుకు ఓటమి తపదన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలు, నాయకులు చందు, స్వామి పాల్గొన్నారు

పోలీసులు లేని సమాజాన్ని ఉహించలేం

- సీఐ సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

పోలీసులు లేని సమాజాన్ని ఉహించలేమని చేర్యాల సీఐ పి.సత్యనారాయణ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చేర్యాల మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి సీఐ పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. ప్రజాసేవ, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ, శాంతి భద్రతల కోసం పోలీసులు తమ కుటుంబాలను వదిలిపెట్టి విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే యువతకు భవిష్యత్

- దోచుకుని బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు కూడగట్టుకున్నారని ఆరోపణ
- కవ్వంపల్లి యువసేనా అధ్యక్షుడు కత్తి రమేశ్



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్‌తోనే యువత భవిష్యత్తు ఉందని, బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు దోచుకుని కూడగట్టుకున్నారని కవ్వంపల్లి యువసేనా అధ్యక్షులు కత్తి రమేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీలపై సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులకు కత్తి రమేశ్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నుండి రాష్ట్రంలో యువత ఎన్నో ఉన్నత చదువులు చదివి బీఆర్ఎస్ ప్రభుత్వపాలనలో యువత నయవంచనకు గురై ఉద్యోగం, ఉపాధి లేక నిరుద్యోగులుగా జీవనం సాగిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. గత తొమ్మిదన్నరేళ్లగా ఉద్యోగాల నోటిఫికేషన్ పేరుతో యువతను నయవంచనకు గురిచేసి పరీక్షల పేరుతో వసూలు చేసిన రుసుంలను ఆసరా, ఇతరత్రా సంక్షేమ పథకాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిందని అగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు, యువత తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీని అదికారంలోకి తీసుకువచ్చి దోపిడీ ప్రభుత్వానికి స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు మానాల రవి, వడ్లకొండ శ్యాం, కర్రావుల శంకర్ పాల్గొన్నారు.

లక్షమందితో ఒకే ఆసనంలో కోటి హనుమాన్ చాలీసా

- అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గ ప్రసాద్



నవతెలంగాణ-గజ్వేల్

లక్షమందితో ఒకే ఆసనంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహిస్తున్నామని అఖిల భారత హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తిరుమల శ్రీనివాసుని పాదాల చెంత తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో జనవరి 21వ తేదీన కార్యక్రమం ఉంటుందన్నారు. జనవరి 14 నుంచి 7 రోజుల పాటు సప్తహం నిర్వహిస్తామన్నారు. లోక కళ్యాణం, ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, శ్రీ సంరక్షణ, సలహా ధర్మ రక్షణ, దేవాలయ సంరక్షణ, భారత దేశ రక్షణ కోసం ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం సంకల్పం చెప్పుకొని ప్రతినిత్యం చాలీసా పారాయణం చేయాలన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా హనుమాన్ దీక్ష అందిస్తామన్నారు.

ఆపదలో తోడుంటాను

- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

నిరుపేద ప్రజలు ఆపదలో ఉంటే సాటి మనిషిగా మానవత్వంతో తోడుగానిలిచి వారికి సహయం చేసి మనోధైర్యాన్ని ఇవ్వడం జరుగుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం అహ్మద్‌నగర్ గ్రామంలో ఉమర్ ఘోర కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మద్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉమర్ ఘోర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారని ఉమర్‌కి భార్య ఫౌజీయా ఇద్దరు పిల్లలు ఉండగా కుటుంబ యజమాని మృతి చెందడంతో వారి భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందన్నారు. మంచి చేయాలనే సంకల్పం అందరికీ ఉండదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటే దేవుడని తలుచుకుంటారన్నారు. ఉమర్‌ఘోర వారి కుటుంబానికి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున బియ్యం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పఠాన్ మస్తాన్, షేక్ అలీ, సాదక్, సాధు, సల్మాన్, అమీన్, ఖాజా పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం.. సతీషన్నకు జన సందోహం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం అంతకపేట, చిన్నగుబ్బడి, గొల్లకుంట, గొల్లపల్లి, కేశనాయక్ తండ, చెరువుముందు తండా, ఫకీరుతండా, పంతులుతండా, కెప్టెన్ చౌడు తండా, అక్కన్నపేట గ్రామంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు సతీష్ కుమార్‌కు బ్రహ్మరథం పట్టారు. భారీర్యాలీలు, కోలాటాలు, డప్పుచప్పులతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలలో అగ్రగ్రామీ, తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని, కేసీఆర్ జనరంజకమైన 2023 మేనిఫెస్టో ప్రకటించారని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

10 రకాల పాత నానాలతో బతుకమ్మను తయారుచేసిన రామకోటి సంస్థ

- ఆడపడుచులకు అంకితమిచ్చిన రామకోటి రామరాజు



నవతెలంగాణ-గజ్వేల్

రామకోటి భక్త సమాజం వారు ప్రతి సంవత్సరం తనదైన శైలిలో వినూతనంగా బతుకమ్మను తయారుచేసి అబ్బుర పరుస్తున్నారు. ఈ సంవత్సరం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని 10రకాల పాత నానాలతో భారీ బతుకమ్మను అద్భుతంగా తయారుచేసి శనివారం ఆవిష్కరించి తెలిగింటి ఆడపడుచులకు అంకితమిచ్చారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ 9రోజుల పాటు మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆట, పాటలో లీనమవుతారన్నారు. ప్రపంచంలో ఏ దేవుణ్ణి అయినా పువ్వులతో పూజిస్తారు కానీ ఆ పువ్వులకే పూజ చేసే గొప్ప సంస్కృతి మన బతుకమ్మ అన్నారు. గత సంవత్సరం బియ్యంతోను, నవ ధన్యాదాలతోను, పసుపు బియ్యంతోను, 10వేల నానాలతోను, మరెన్నో రకాలుగా చిత్రించానని తెలిపారు.

బీఆర్ఎస్‌కి అండగా నిలవాలి



- ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్‌కి అండగా నిలవాలని, అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మెదక్ పార్లమెంటు సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని రాంపూర్, వడ్డెర కాలనీకి చెందిన 40మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేస్తే చెత్త బుట్టలో వేసినట్లే అవుతుందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడి పల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిడి భిక్షపతి, తగరం అశోక్, అనిల్, నాయకులు శేరిపల్లి మల్లేశం, నాగరాజు, లచ్చయ్య, నర్సింలు, కనకరాజు, వెంకటేశ్, వెంకటి, స్వామి ఉన్నారు.

మృతుల కుటుంబాలను ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని కర్కపట్ల గ్రామానికి చెందిన చింతకాయల నర్సింలు, గూండ్లె పోచయ్య, సార చిన్న యాదగిరిలు ఇటీవల మృతిచెందారు. శనివారం మర్కుక్ మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ తాండ పాండుగౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు మృతుల కుటుంబాలను పరామర్శించి రూ.25 వేల అర్థిక సాయం ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, గ్రామ సర్పంచ్ నర్సింలు ,కర్కపట్ల మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డిలతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డిపల్లి సర్పంచ్ స్వరూప మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బాలకృష్ణ, ప్రవీణ్, శ్రీను, విజయలక్ష్మి, సత్యనారాయణ, మధుగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్, యువజన అధ్యక్షులు వర్గంటి నవీన్, నాగులు, సత్యంగౌడ్, నర్సింలు గౌడ్, బి.నర్సింలు, రవి, నర్సింహా రావ్, కృష్ణ, శ్రీకాంత్, ప్రశాంత్, ఎల్లేష్, నర్సింలు యాదవ్, రాజశేఖర్ రెడ్డి , మల్లేశం తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 22 అక్టోబరు 2023 | www.navatelangana.com

బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఊర చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ ఎన్.సీ రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున చెరువు వద్దకు వస్తారని వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆదేశించారు. బతుకమ్మ దసరాను ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీస్, మున్సిపల్ సిబ్బంది అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ముందుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కౌన్సిలర్స్ తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, పంబాల అర్చన శివకుమార్, నాచారం డైరెక్టర్ నరేష్, వార్డుసభ్యులు తుమ్మ శ్రీను ఉన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

- అమరవీరులకు ఘనంగా నివాళి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని, అమరుల త్యాగాలు మరువలేనివని హుస్నాబాద్ ఏసీపీ సతీష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయం ఎదుట పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఎస్సై జాన్ విల్సన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసులు విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, హుస్నాబాద్ ఎస్సై తోట మహేష్, ఏఎస్ఐలు మణెమ్మ, సురేందర్‌రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హుస్నాబాద్‌కు ఖరారుకాని కాంగ్రెస్ టికెట్



- అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి కరుదయనీయంగా మారింది. పార్టీ అధిష్ఠానం హుస్నాబాద్ నియోజకవర్గం అభ్యర్థిని ఖరారు చేయకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. గడిచిన గత రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గణ విజయ సాధించగా ఈసారైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కార్యకర్తలు ఉంటే అధిష్టానం మాత్రం ఇప్పటివరకు టికెట్ ఖరారు చేయకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2009 నుంచి 14 వరకు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో హుస్నాబాద్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటివరకు కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు కాలేదు గత రెండు నెలలుగా సస్పెన్షన్ విడకపోవడంతో ఇక్కడున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఇద్దరిలో ఎవరితో ప్రచారంలో తిరగాలి ఏ కార్యక్రమంలో పాల్గొనాలని అర్థం కాక కార్యకర్తలు తల పట్టుకుంటున్నారు. ఆరు నెలల నుండి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డికే టికెట్ వస్తుందని నియోజకవర్గంలో అన్ని మండలాలలో 60 గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. మధ్యలో హుస్నాబాద్ నుండి పోటీ చేస్తానంటూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ రావడంతో కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. పొన్నం ప్రభాకర్ కూడా హుస్నాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తనకే టికెట్ వస్తుందని ధీమాతో పాత క్యాడర్‌తో కలుసుకుంటూ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇద్దరిలో ఎవరికి టిక్కెట్ వస్తుందో తెలియక ప్రచారంలో వెనుకంజ వేస్తున్నారు. ప్రవీణ్ రెడ్డి వేరే పార్టీ మారుతున్నారని ప్రచారం సాగుతుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బుజ్జగిస్తుందని సమాచారం అందింది. బీసీ కార్డుపై పొన్నం ప్రభాకర్‌కు వస్తుందా.. మాజీ ఎమ్మెల్యే కాబట్టి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి వస్తుందా అని నియోజకవర్గంలో చర్చ జోరుగా సాగుతుంది.

గజ్వేల్ ప్రజలపై సీఎం ముసలి కన్నీరు

- కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



నియోజకవర్గ ప్రజలపై సీఎం కేసీఆర్ ముసలి కన్నీరు కాస్తున్నారని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తుంకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రిపై ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఉందని, దాని కప్పిపుచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతతో కామారెడ్డిలో పోటీ చేస్తున్నారన్నారు. ప్రజలపై ముసలి కన్నీరు కార్చిన ప్రజలు ఆయనను ఓడించడం ఖాయమన్నారు. సిద్దిపేట నుంచి గజ్వేల్‌కు బ్రతికి వచ్చిన గజ్వేల్‌పై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. ఇంతవరకు గజ్వేల్‌కు ఏమి చేయలేదు ఇక పై చేస్తా అని చెప్పడం సిగ్గుచేటన్నారు. దత్తత తీసుకున్న గ్రామాలలో కూడా పెంకుటిల్లు కూల్చి ఇప్పటివరకు వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. వర్గల్‌లో ప్రభుత్వ భూమిని తీసుకొని వారికి సరైన నష్టపరిహారం కూడా ఇవ్వకుండా, వాళ్ళకి ఇస్తానన్న ప్లాట్ ఇవ్వకుండా ఆ భూములను కోట్లకు అమ్ముకుంటున్నట్లు ఆయన విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి, మల్లారెడ్డి, రాజు, నక్క రాములు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- ప్రచారం ప్రారంభించిన ఎంపీ ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- దుబ్బాక



సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యమని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ఒకటో వార్డులో రేకులకుంట మల్లికార్జున దేవస్థానంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఓనమాలు దిద్దిన దుబ్బాక ప్రాంతం నుంచి పోటీ చేస్తున్న తనని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మోసకారి రఘునందన్ రావును నమ్మొద్దని, ప్రశ్నించేవారు కాదు పనిచేసే వారు కావాలని స్పష్టం చేశారు. పనిచేస్తున్న కేసీఆర్ సర్కార్‌ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పురపాలిక పరిధిలోని చెల్లాపూర్, దుంపలపల్లి వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు .కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు నిమ్మ రజిత, గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి ఇల్లందుల శ్రీనివాస్, బత్తుల స్వామి, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, భూంపల్లి మనోహర్ రావు, కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి, తీపిరెడ్డి మహేష్ రెడ్డి, పండరి రాజా లక్ష్మణరావు, నందాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు

- పని చేసే వారికే పట్టం కట్టాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట



ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి తర్వాత మోసం చేసే వారి మాటలు నమ్మవద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని లింగంపేట, ఎల్ బంజేరుపల్లి గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అబీద్ హుస్సేన్, సూరంపల్లి స్వామి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు మంగ రేణుక నర్సింలు, రాచకొండ మంజుల సత్యనారాయణలతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు రైతులకు ఎడ్లబండి, ఉచిత ఎరువుల పంపిణీ, మల్లన్న సాగర్ బాధితులకు సిద్దిపేట, గజ్వేల్ తరహా పరిహారం, కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని మొండి చేయి చూపారన్నారు. లింగంపేట గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హాయలోనే బ్రిడ్జి, చెక్ డ్యామ్, ఓవర్ హెడ్ ట్యాంక్, పాఠశాల నిర్మాణఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. అనంతరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ మాజీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బక్క కనకయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు అల్వాల గణేష్, సంకుర్తి లక్ష్మణ్ గౌడ్, ఉప సర్పంచ్ డి.సుదర్శన్, గొడుగు ఐలయ్య, తగరం అశోక్, మంతురి రమేష్, నర్సాగౌడ్, అమెర్, ఆనందం, నర్సింహారెడ్డి, కర్ణాకర్ పాల్గొన్నారు.

మరణించిన మిత్రుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

నవతెలంగాణ-గజ్వేల్



అనారోగ్యానికి గురై మృతి చెందిన తన మిత్రుడు గౌరయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మిత్రబృందం పేర్కొన్నది. శనివారం మండలంలోని కొడకండ్ల గ్రామంలో గౌరయ్య మృతి చెందడంతో కడుపేదరికంతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో మిత్రులందరూ తమవంతు బాధ్యతగా రూ.40 వేలు జమ చేసి వారి బిడ్డ చదువుల కొరకు ఉపయోగపడేటట్లుగా ఆ డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ బాండ్ ను వారి కుటుంబానికి అందించామని మిత్రబృందం తెలిపారు. అదేవిధంగా 5000 రూపాయల నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం గజ్వేల్ వెంకట కిరణ్, దూలం హనుమాన్ దాస్, నేతి వెంకటేశం, దార ప్రభాకర్, తుమ్మ కనకయ్య, నాగపురి కనకయ్య, తేరాల రమేష్, చేర్యాల రామచంద్రం, దీకొండ శ్రీశైలం, మల్కగల భాస్కర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్కుక్



మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలంలోని అంతాయపల్లి గ్రామలో ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మర్కుక్ మండల పరిధిలోని సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామానికి చెందిన పరశురాం రచించి రూపొందించిన ఎన్నికల పాటకు బట్టు అంజిరెడ్డి నిర్మాతగా వ్యవహరించారు. ఈ పాట సీడీని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జగదేపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు తదితరులున్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్: మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన కాసాని పాపన్న(50) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో ఎంసీటీసీల ఫోరమ్ మండల జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలి

- వైస్ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కానుగల్ గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొగుట వైస్ ఎంపిపి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రేమల చంద్రరెడ్డి, ఏఎంసి చైర్మెన్ దోమల కొమురయ్య, విగ్రహదాత నాయిని స్వామి, గ్రామ పంచాయితీ, దుర్గాదేవి ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు పాల్గొనారు.

పొన్నం ప్రభాకర్‌కి హుస్నాబాద్ టికేట్ కేటాయించాలి

- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పరశురామ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీ బిడ్డ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కేటాయించాలని హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మంద పరశురామ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఏర్పాటు ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు పొన్న ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేశాడన్నారు. పార్లమెంటులో పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని స్వరాష్ట్రం కోసం కొట్లాడిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. టీపీసీసీ దీనిపై దృష్టి ఉంచుకొని బీసీ బిడ్డ అయిన పొన్నంప్రభాకర్‌కి టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

విద్యార్థుల జీవితల్లో వెలుగులు నింపడం బీఎస్పీతోనే సాధ్యం

నవతెలంగాణ-జగదేవపూర్



మండల కేంద్రంలో శనివారం బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుకు వేసి బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు మోసపోతున్నారని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగులను నిరుత్సాహపరిచి నోటిఫికేషన్లు వాయిదా వేస్తూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఓటరు నిస్వయిన నాయకున్ని ఎన్నుకొని తమ పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకే ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సీఎం చేస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రచారంలో గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు కరుణాకర్, మండల అధ్యక్షులు అశోక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



పట్టణంలోని అంగడిపేట్ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్.రాజమౌళి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ శరన్నవరాత్రి వేడుకలు వాడవాడలా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని, అంగడిపెట్ హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మండప నిర్వాహకులను అభినందించారు. ఆ జగన్మాత ఆశీర్వాదం అనుగ్రహం అందరి పైన ఉండాలన్నారు. అన్నదానం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను అభినందించి అన్నదానం మహాదానమని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ కూరాకుల శ్రీను, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, నాయకులు శివసాగర్ పాల్గొన్నారు.

ప్రకృతి పరిమళం సద్దుల బతుకమ్మ

- బతుకమ్మ ఆవిష్కరించిన సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం

నవతెలంగాణ-సిద్దిపేట



సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ చిత్రాలను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంఛనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూనానని, ప్రపంచంలోనే ఫ్లవర్ ఫెస్టివల్ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైనదన్నారు. ఆడపడుచులు ఐకమత్యంతో కలిసిమెలసి, ఆటపాటలతో, రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి సబ్బండవర్గాలు సంబరాలు జరుపుకొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, గ్రైట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మొహమ్మద్ సాధిక్, రహీంరుస్తుం పాల్గొన్నారు.

సిర్పూర్‌లో నేడు స్వేరోస్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



గురుకులాల సృష్టికర్త ఎస్ఆర్ శంకరన్ (ఐఏఎస్) జన్మదినం సందర్భంగా ఈ నెల 22న సిర్పూర్‌లో నిర్వహించే స్వేరోస్ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని స్వేరోస్ జిల్లాధ్యక్షుడు బొర్ర సురేశ్ కుమార్ అన్నారు. సిర్పూర్‌లోని వినాయక గార్డెన్స్‌లో నిర్వహించనున్న స్వేరోస్ దినోత్సవ వేడుకలకు స్వేరోస్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పాటు బాదంత్ ధమ్మా సారధి, ఆకునూరి మురళీ, నీతా రమాకాంత్ హెూలె, పి.వి సునీల్ కుమార్, సిరాజ్ యూఆర్, రహమాన్ ముఖ్య అతిథులుగా హజరవుతున్న దృష్ట్యా రాష్ట్రంలోని స్వేరోస్ నాయకులు, ఆర్ఎస్పీ అభిమానులు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని సురేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

నవతెలంగాణ-నంగునూరు



మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య శనివారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీకి సంబంధించి విషయాలు తనకు తెలియజేయడం లేదన్నారు. కనీస విలువలు కూడ పాటించడం లేదని అసంతృప్తితో ఉన్నానని, అందుకే బీఆర్ఎస్‌కీ రాజీనామా చేశానన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాలు ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామంలో దనవరాత్రి ఉత్సవాల్లో భజరంగదళ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపాన్ని శనివారం మర్కుక్ జెడ్పిటిసి యెంబరిబమంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యారా మల్లేశం, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులున్నారు.

జగన్ మోహన్ రావును సన్మానించిన మల్లికార్జున్

నవతెలంగాణ-సిద్దిపేట



హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనా జగన్ మోహన్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించి అభినందించినట్లు సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ ప్రతినిది జమ్మూ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిదో రోజు బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహించుకొనే బతుకమ్మ సంబురాల్లో ఎనిమిదో రోజైన శనివారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెన్నముద్దల బతుకమ్మ పేరుతో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చారు. సాయంత్రం ఆటపాటలతో మహిళలు వేడుకలు చేసుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు



నవతెలంగాణ-కొండపాక

గ్రామాల్లో చెత్త సేకరణ పట్ల నిర్లక్ష్యం చేయకూడదని డివిజన్ పంచాయతీ అధికారి వేదవతి అన్నారు. కుకునూరు పల్లిలో డంపింగ్ యార్డ్‌ను, గ్రామపంచాయతీ నిర్వహణ తీరును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెత్త సేకరణలో తడి, పొడిచెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.